సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 23న సిఎం చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించిన ప్రాంతాలను గురువారం జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి, ఎస్‌పి బిందు మాధవ్, జెసి రాహుల్ మీనా అధికారులతో కలిసి పరిశీలించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సిఎం పర్యటించే ప్రాంతాలు, పి-4 కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలు, హెలిపాడ్ నుండి కొండయ్యపేటలోని గృహాల వరకు ఎఎస్ఎల్ నిర్వహించారు. ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ షాన్‌మోహన్ చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్‌డిఒ కె.శ్రీరమణి, కాకినాడ ఆర్‌డిఒ మల్లిబాబు, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, డిఎస్‌పి శ్రీహరి రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆదుకోని ఉపాధి హామీ చట్టం

- జిల్లాలో 1.54 లక్షల కుటుంబాలు
- 309 కుటుంబాలకే 100 రోజుల పని దినాలు
- పనుల కోసం ప్రజల ఎదురు చూపు
- 12 వారాలుగా వేతన బకాయిలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గ్రామీణ పేదల కోసం అప్పటి ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేసింది. దీన్ని చట్టంగా కూడా రూపొందించారు. ఈ చట్టం ప్రకారం గ్రామాల్లో అడిగిన వారందరికీ పనులు కల్పించాల్సి ఉంది. కానీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అడిగిన వారందరికీ సకాలంలో పనులు కల్పించని పరిస్థితి ఉంది. మరోవైపు అధికారులు అలసత్వం వల్ల ఉపాధి పథకం పేదలను ఆదుకోలేకపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు ఏడాది కాలంలో పేదల కుటుంబాలకు వంద రోజులు పని దినాలను కల్పించాలి. కానీ ఇప్పటివరకు అరకొర కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని దినాలు కల్పించగలిగారు. మరోవైపు పలు అంశాల్లో అధికారులు చెబుతున్న అంకెలకు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు పొంతన ఉండడం లేదు. దీంతో ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యవసాయ కార్మికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ఉపాధి పనులు చేస్తున్న వ్యవసాయ కార్మికులు (ఫైల్ ఫోటో)

లక్ష్యాలకు అనుగుణంగా సాగని పథకం

జిల్లాలో 2,91,376 జాబ్ కార్డులు ఉన్నాయి. వీటిలో 1,26,475 జాబ్ కార్డుదారులు రెగ్యులర్‌గా పనులకు వెళుతున్నారు. వీటి పరిధిలో 1.71 లక్షల వేతనదారులు ఉన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు సగటున రూ.282 చెల్లిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులకు లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి అధికారులు పనులు కల్పించ లేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి పనికి వచ్చే వారికి 100 రోజులు పని కల్పించాలి. జిల్లాలో ఉపాధి పనికి వచ్చే కుటుంబాలు లక్షల్లో ఉంటే కేవలం వందల్లో మాత్రమే 100 రోజులు పని కల్పించారు. దీంతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరడం లేదు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామాల్లో ఉండే పేదలకు వారి గ్రామాల్లోనే పనులు కల్పించి వలసబాట పట్టకుండా ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టారు. ఉద్దేశం మంచిదే అయినా అధికారుల అలసత్వం కారణంగా అది నెరవేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

అరకొర మందికే 100 రోజుల పని దినాలు

వంద రోజులు పని దినాలు కల్పించే కుటుంబాల సంఖ్య పెరగాలని ఉన్నతాధికారులు పదేపదే జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు అనుగుణంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులను కల్పించలేకపోతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పనుల గుర్తింపు సక్రమంగా జరగడం లేదంటున్నారు. రైతులకు మేలు చేసే విధంగా కాక కూటమి పెద్దలు సూచించిన కొంతమంది సొంత ప్రయోజనాలకు క్షేత్ర సహాయకులు పని చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు తమకు అనుకూలమైన వారు పనులకు రాకపోయినప్పటికీ మస్టర్లు యథేచ్ఛగా వేసేస్తున్నారన్న విమర్శలు సైతం ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి.

100 రోజు పని దినాల కల్పన నామమాత్రంగానే సాగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,65,748 కుటుంబాలు పనులకు వెళ్లగా కేవలం 10 వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలను కల్పించగలిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1,54,213 కుటుంబాలు పనులకు వెళుతుండగా ఇప్పటి వరకు 5 నెలల కాలంలో కేవలం 309 కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలను కల్పించగలిగారు. ఇంకా ఏడు నెలల కాలం ఉన్నప్పటికీ 100 రోజుల పని దినాలు కల్పించే కుటుంబాల సంఖ్య ఏ మేరకు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

12 వారాలు, రూ.57 కోట్లు

మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పనులు చేసిన వ్యవసాయ కార్మికులకు సకాలంలో వేతనాలను అందించలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు వారాల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారు. ప్రస్తుతం 12 వారాలుగా వేతనాలు అందడం లేదు. అరకొర కూలీలకు మాత్రమే ఇప్పుడు పనులు కల్పిస్తున్నారు. సుమారు రూ.57 కోట్ల మేర వేతన బకాయిలు జిల్లాలో పెండింగ్లో ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు.

వ్యవసాయ కార్మికులు ఎలా బతకాలి

వారాల తరబడి వేతనాలు పెండింగ్లో ఉంటే వ్యవసాయ కార్మికులు ఎలా బతకాలి. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఉపాధి పథకం పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలో ఉన్నా సకాలంలో వేతనాలను చెల్లించడంలో వివక్ష చూపుతున్నారు. ఇది ఏమాత్రం సరికాదు. ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. వంద రోజులు పని దినాలు కల్పనలో అధికారుల అలసత్వం సరికాదు.

-కెఎస్.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం.

సాగునీటిపై రైతుల్లో ఆశలు

వెంకటాచలం లిఫ్ట్ ఆధునికీకరణ గ్రీన్‌సిగ్నల్
కేబినెట్ నిర్ణయంతో అన్నదాతల్లో హర్షం

ప్రజాశక్తి - గండేపల్లి

తోట వెంకటాచలం ఎత్తిపోతల పథకం కింద ఉన్న రైతుల ఆశల మళ్లీ చిగురించాయి. ఈ పథకం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో సాగునీరు అందిన దాఖలాలు లేవు. గురువారం జరిగిన రాష్ట్ర కేబినెట్‌లో ఈ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని గండేపల్లి, జగ్గంపేట, ఏలేశ్వరం, రాజానగరం, గోకవరం, కిర్లంపూడి మండలాల్లో 25 గ్రామాల్లో 31,525 ఎకరాలకు సాగునీరు అందించేలా రూపకల్పన చేశారు. గత వైసిపి సర్కారు దీన్ని గాలికొదిలేసింది. నిర్వహణ లేక పథకం చతికలబడింది. తాళ్లూరు నుంచి సీతారాంపురం వరా నీటిని తరలించేందుకు 3.6 కిలోమీటర్ల మేర వేసిన

తోట వెంకటాచలం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం

సిమెంట్ పైపులు పలుచోట్ల పగిలిపోయాయి. దీంతో సాగునీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడాయి. ప్రస్తుతం పుష్కర కాలువలతో పుష్కలంగా నీరున్నా నీటిని మళ్లించలేని పరస్థితి నెలకొంది. ఈ సిమెంట్ పైపులను తొలగించి స్టీలు పైపులు వేయాల్సి ఉంది. దీని కోసం రూ.52 కోట్ల వరకూ ఖర్చు అవుతుంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలను సైతం పంపారు. కాని నేటికీ నిధులు విడుదల కాలేదు. ప్రస్తుతం కేబినెట్ నిర్ణయం నేపథ్యంలో ఈ పనులు ప్రారంభానికి గ్రీన్‌సిగ్నల్ పడింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

మహిళలతో మాట్లాడుతున్న తుమ్మల బాబు

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - సామర్లకోట

గత వైసిపి ప్రభుత్వంలో మోసపోయిన లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి హామీ ఇచ్చారు. గురువారం సామర్లకోట వాటర్ ట్యాంక్స్ వద్ద జనసేన పార్టీ సమన్వయకర్త మంచెం సాయిబాబు ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు ఊరికి దూరంగా వేట్లపాలెం బైపాస్ రోడ్ వద్ద ఇళ్ల స్థలాలు కేటాయించారని, ఆ ప్రాంతంలో తాము నివసించడం సాధ్యం కాదని తమకు నివాసయోగ్యమైన స్థలాలు ఇప్పించాలని తుమ్మల బాబుకు వినతిపత్రం అందజేశారు. సరోజ వాస్, మడగల శ్యామ్‌కుమార్, అత్తిలి కృష్ణ, తుమ్మల ప్రసాద్, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే బాబు, చిన్న బాబు, సూరజ్, తోట సాయి, పెంకె వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఎసిబి వలలో ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

సివిల్ కాంట్రాక్టర్ నుంచి రూ.23,000 లంచం తీసుకుంటూ మున్సిపల్ కమిషనర్ ఎం.సత్యనారాయణ రావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.అరుణాచలం గురువారం ఎసిబి అధికారులకు చిక్కారు. స్థానిక కృష్ణా ఆలయం వీధిలో నిర్మిస్తున్న అర్బన్ పిహెచ్‌సి భవన నిర్మాణాలు, 2007లో నిర్మించిన సిసి రోడ్డుకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు కాంట్రాక్టర్ తొండారపు రాజబాబును వీరు రూ.23 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో కాంట్రాక్టర్ రాజబాబు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో లంచం సొమ్ము స్వీకరించిన కమిషనర్, ఆపరేటర్‌ను ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు ఎన్‌వి.భాస్కరరావు, వై.సతీష్, వి.వాసు, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో ఎఐపై శిక్షణ

ప్రజాశక్తి గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో ఎఐ, సాధనాలు, పరిశోధనపై శిక్షణా తరగతులు ప్రారంభించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ ఎం.వెంకటేష్ వ్యవహరించారు. ఎఐ సాధనాలు, కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్ సిద్ధాంతం గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఎఐ సాధనాలు తాజా పరిణామాలను అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఎ.రమేష్.. రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, అకాడమీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఐ.వీరాంజనేయులు, డాక్టర్ ఎన్.రాజేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి- పెద్దాపురం

మిషన్ అన్నపూర్ణ సహాయనిధి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దేవత రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పెద్దాపురం, సామర్లకోట సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో బాలింతలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ అమెరికాలో నివసిస్తున్న గంగాధర్, రజిని దంపతుల ఆర్థిక సహకారంతో ఈ కిట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బోడా శరణ్, వడ్డి సత్యనారాయణ, దేవ గురు, చంద్రశేఖర్, కర్రి వీర శివ, గుమ్మెళ్ళ ఉమా శేఖర్, నాగలక్ష్మి, కొమ్మోజు లక్ష్మి , చల్లా జయశ్రీ పాల్గొన్నారు.

సమస్యలపై అంగన్‌వాడీల ధర్నాలు

గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల 42 రోజుల సార్వత్రిక సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ అర్బన్ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీ రాణి మాట్లాడుతూ ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ నిలిపివేయాలని, 2024లో 42 రోజులు సమ్మె అనంతరం మినిట్స్‌లో నమోదు చేసిన అంశాలను అమలు చేయాలని, 5 జితో కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలని, గ్రాడ్యుటి జిఒలను మార్పు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ, ఎం.విజయ, జి రమణమ్మ, సరోజిని, వసంత, సత్య, వరలక్ష్మి, అపర్ణ, రమాదేవి, రమ, శేషు, శ్రీదేవి, రామలక్ష్మి, లక్ష్మీ పాల్గొన్నారు.

పిఠాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. యూనియన్ నాయకులు విజయశాంత, వెంకటలక్ష్మి మాట్లాడారు. ప్రజావాణి, యేసు, నాగపద్మ, దుర్గా భవాని, పద్మ, అరుణ, భారతి, కె.చిన్న నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటి నాయకులు కెవివి.సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, డి పద్మావతి, ఒ.సత్యవతి, జి.బేబీ రాణి పాల్గొన్నారు.

కరప తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. రూరల్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పి.వీరవేణి మాట్లాడారు. వరలక్ష్మి, నాగజ్యోతి, భవాని, అచ్చరత్నం, సత్య, లక్ష్మీబంగారం, నారాయణమ్మ, సాయి, మనోజ, సత్యవతి పాల్గొన్నారు.

గొల్లప్రోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ ఓరుగంటి నందీశ్వరుడు, తులసీదేవి మాట్లాడారు. అంగన్‌వాడీలు వై.పద్మ కుమారి, జి.రాఘవ, వెన్న వెంకటలక్ష్మి, కె.ప్రభావతి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సిఐటియు మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా, ప్రాజెక్ట్ కార్యదర్శి పి.వీరమణి మాట్లాడారు. సిఐటియు నాయకులు చింతపల్లి అజయ్‌కుమార్, సెక్టార్ లీడర్లు రాజేశ్వరి, లక్ష్మి, తనుజ, వరలక్ష్మి, మహాలక్ష్మి, సత్యవేణి, చామంతి, అప్పలకొండ, సత్యవతి పాల్గొన్నారు.

ప్రత్తిపాడు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అల్లాడి లక్ష్మి, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మరియ, పద్మ, ఇంద్రాణి, అచ్చిరాజు, నందిని, గనిలక్ష్మి, అప్పలనరస, వెంకటలక్ష్మి, జయ, కె.సతీష్ కుమార్, నాని పాల్గొన్నారు.

సామర్లకోట ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ధర్నా చేపట్టి అనంతరం మానవహారం నిర్వహించారు. యూనియన్ నాయకులు వడ్డి ఎస్తేర్‌రాణి మాట్లాడారు. జి.మహాలక్ష్మి, కె.వరలక్ష్మి, ఎస్‌కె.ఫాతిమా, ఎన్.మంగాలక్ష్మి, పి.రాజేశ్వరి పాల్గొన్నారు.

పెద్దాపురం తహశీల్దారు కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి, అనంతరం ధర్నా చేశారు. టిఎల్ పద్మావతి, ఎస్తేరు రాణి మాట్లాడారు. స్నేహలత, కాలే దేవి, తులసి, విజయలక్ష్మి, జి.మహాలక్ష్మి, హరీష, పద్మావతి, దేవి, భవాని, బేబీరాణి, బుజ్జమ్మ, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు పాల్గొన్నారు.

గండేపల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు.

కాకినాడలో..

పిఠాపురంలో..

పెద్దాపురంలో..

కాకినాడ రూరల్‌లో..

సామర్లకోటలో..

కార్టూ'నిజం'



అడ్డూ అదుపూ లేని రేషన్ మాఫియా

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లాలో రేషన్ మాఫియాకు అడ్డూ అదుపూ లేకుండా ఉంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని పలుమార్లు చెప్పుకొచ్చారు. అధినేత ఏకంగా సముద్రంలోకి వెళ్ళి 'సీజ్ ద షిప్' అంటూ కాకినాడ పోర్ట్‌లో హడావుడి చేశారు. వారి ప్రకటనలకు క్షేత్రస్థాయి పరిస్థితికి అసలు పొంతన లేకుండా ఉంది. ఇప్పుడు స్వయానా జనసేన నాయకులే రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలకు తెరలేపారు. సొంత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుని మరీ ఈ దందాను నడుపుతున్నారు. పవన్‌కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.

పిఠాపురం నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలే ఈ అక్రమ బియ్యం వ్యాపారం దందాలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. బి.ప్రత్తిపాడుకు చెందిన ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊటా నానిబాబు మనుషులమంటూ పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న యు.కొత్తపల్లి మండలం అమీనాబాద్‌లో బియ్యం కొనుగోలు చేస్తున్నాడు. ఈ సమయంలో గ్రామానికి చెందిన కొందరు యువకులు బియ్యం కొనుగోలుదారుడుని పట్టుకున్నారు. తాను నానిబాబు మనిషిని అని, నన్నే ఆపుతారా అంటూ వారిపై ఎదురుదాడికి దిగాడు. అంతేకాకుండా స్వయంగా నానిబాబుకు ఫోన్ చేసి ఇచ్చి మాట్లాడించారు. 'మన కార్యకర్తలే.. వదిలేయండి' అంటూ చెప్పుకొచ్చిన నానిబాబు యువకులు నిలదీశారు. ఈ వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇదే నేతపై గతంలో అక్రమ బియ్యం తరలింపు కేసులు ఉన్నాయి. రాజమండ్రి త్రీటౌన్‌చ, గండేపల్లి, పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు సమాచారం.

అమీనాబాద్‌లో జనసైనికులు పట్టుకున్న రేషన్ బియ్యం

పాసుల కోసం ఇఒ కార్యాలయం వద్ద బైఠాయించిన మహిళలు

వ్రత పాస్‌ల కోసం మహిళల పడిగాపులు

ప్రజాశక్తి-పిఠాపురం

శ్రావణమాసం నేపథ్యంలో పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాల పాసులు కోసం మహిళలు ఉదయం నుంచి పడిగాపులు కాశారు. స్థానిక ఎంఎల్‌ఎ, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు పవన్ తన సొంత నిధులతో మహిళలకు పసుపు కుంకుమ, చీరలను పదివేల మందికి అందజేస్తారనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో విస్తతంగా ప్రచారం జరిగింది. వ్రతాలు ఆచరించేందుకు ఆలయము నుంచి జారీ చేసే పాస్ తప్పనిసరిగా ఉండాల్సిందేనన్న నిబంధనతో వాటిని దక్కించుకునేందుకు మహిళలు ఉదయమే ఆలయం వద్దకు చేరుకున్నారు. సరైన సమాచార లేకపోవడంతో మహిలు గంటల తరబడి పాస్‌ల కోసం ఆలయ ప్రాంగణంలోనే ప్రదక్షిణలు చేయవలసివచ్చింది. వారు భారీగా చేరుకోవడంతో తోపులాట జరిగి పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. గంటల తరబడి ఆలయం వద్ద క్యూలైన్లో మహిళలు వేచి ఉన్న మహిళలు విసుకు చెంది ఆలయ ఇఒ కార్యాలయం వద్ద బైఠాయించారు. దీంతో కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ పంతం నానాజీ, కుడా చైర్మన్ తుమ్మల బాబు పోలీసుల సమక్షంలో పాస్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

మట్టి వినాయక ప్రతిమలు ఉపయోగించాలి

ప్రజాశక్తి-గండేపల్లి

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని అందరూ మట్టివినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ సూచించారు. ఖరీదైన రంగు రంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని చేయవద్దన్నారు. మట్టిలో నీటిలో త్వరంగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని సూచించారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 15 ఏళ్లుగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

జాతీయ రహదారి 216 పై అనునిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారణకు అందరూ సహకరించాలని ప్రజా సంఘాల నాయకులు టి.ఈశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రజా సంఘాల భవనంలో ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాశి లక్ష్మణస్వామి, బొంతు మోహన్, దడాల బుజ్జిబాబు, కన్నీడి వెంకటరమణ, వల్లు రాజబాబు, దుప్పి అదృష్టదీపుడు, పులపకూర కృష్ణ, మడికి మధుబాబు పాల్గొన్నారు.

పలుచోట్ల భారీ అన్నదానాలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లిలో శ్రావణమాసం గురువారం ఉమా చంద్రశేఖర స్వామి దేవస్థానం వద్ద చాగంటి సత్యనారాయణ సమక్షంలో మాగంటి బాబి ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్‌రావు, పరిమి బాబు, సుంకవల్లి రమేష్, వెలమాటి కాశీ, ఇప్పర్ల బాబీ, ఇప్పర్ల సురేష్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

అన్నవరం సత్యనారాయణ స్వామి కొండపై గత నెల 27న కారు డిక్కీ నుంచి బంగారు ఆభరణాలు చోరీ కేసులో నిందితుని పోలీసులు అరెస్టు చేసి భారీగా చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. అల్లవరం మండలం మొగలమూరుకు చెందిన చింతా గణేష్‌ను అరెస్ట్ చేసి వివిధ కేసుల్లో చోరీ చేసిన రూ.93,99,965 విలువైన 989.44 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి జి.బిందుమాధవ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నిందితుడు గణేష్ డబ్బు సంపాదన కోసం పుణ్య క్షేత్రాలు, సముద్ర తీర ప్రాంతాల్లో నిలిపిన కార్ల నుంచి బంగారు ఆభరణాలు దోచుకుంటాడని, ఇతనిపై పలు పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు, ఎస్‌బి డిఎస్‌పి ఎస్‌.సత్యనారాయణ, సిఐ బి.సూర్య అప్పారావు, ఎస్‌ఐలు శ్రీహరి బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

బాణసంచా స్వాధీనం

ప్రజాశక్తి - చాగల్లు

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.20వేల విలువ చేసే బాణసంచాను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. చాగల్లు గ్రామ శివారులో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో వీటిని పట్టుకున్నామన్నారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు.

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మీనానగరం గ్రామ శివారులో బుధవారం రాత్రి దాడులు చేసి పేకాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. వారి నుంచి రూ.3,970 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

స్కూల్ బస్సు డ్రైవర్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి-కడియం

మద్యం తాగి స్కూల్ బస్సు నడుపుతున్న వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మాధవరాయుడు పాలెం పంచాయితీ గుబ్బల వారి పాలెం గ్రామ మలుపు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. హుకుంపేట జాతీయ రహదారి నుండి గల ఒక ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ మద్యం తాగినట్లు గుర్తించారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. మరో డ్రైవర్‌తో విద్యార్థులను ఇళ్లకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యానికి తెలిపామని సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామం పల్లంట్ల రోడ్డులోని పేకాట శిబిరంపై పోలీసులు దాడులు చేసి పేకాడుతున్న 8 మంది అరెస్టు చేశామని ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. పల్లంట్ల రోడ్ లోని పొలాలలో కాలువ గట్టు శివార పొదల్లో ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నామన్నారు. వారి నుంచి రూ.15,420 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరంతా దేవరపల్లికి చెందిన వారేనని తెలిపారు.

అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి -గండేపల్లి

అదృశ్యమైన గండేపల్లి గ్రామానికి చెందిన యువతి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. ఆమె అదృశ్యంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానంతో జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ యువి.శివ నాగబాబు ప్రత్యేక టీములు ఏర్పాటు చేశారు. ఆ యువతిని హైదరాబాద్ దిల్‌సుక్‌నగర్‌లో కనుగొని గండేపల్లికి తరలించినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

కొత్తపల్లికి చెందిన యువకుడు గురువారం గొలగంట నూతిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఉసుమర్తి మహేష్ (25) కొత్తపల్లిలో ఉన్న గొల్లగుంట మంచిని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలం ఉప్పాడలోని వస్త్ర దుకాణంలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనారోగ్య కారణంగా ఉద్యోగం మానేశాడు. వైద్యానికి అధిక సొమ్ములు వెచ్చించలేక మనస్తాపంతో మహేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఏటిలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-యు. కొత్తపల్లి

కొనపాపపేటకు చెందిన మత్స్యకారుడు ఎర్రిపల్లి నూకరాజు ఏటిలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. పారతిప్పలో నీరు పారే ఏటిలో వేటాడేందుకు వెళ్లిన నూకరాజు గల్లంతయినట్టు స్థానికులు తెలిపారు. గడిచిన నాలుగు రోజుల కిందట చేపల వేట కోసమని వెళ్ళి వెళ్లడని వరద నేపథ్యంలో అధికంగా ప్రవహిస్తున్న నదిలో వేట సాగిస్తుండగా బోటు వలతోపాటు నూకరాజు గల్లంతయ్యాడని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

యానాం వార్తలు

గోదావరిని పరిశీలిస్తున్న పరిపాలనాధికారి మునిస్వామి

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

ప్రజాశక్తి - యానాం

ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద కారణంగా యానాం గౌతమి గోదావరి నది బాలయోగి వారధి వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో యానాం అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి గురువారం గోదావరి నదీ తీరాన్ని పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గోదావరిని పరిశీలిస్తున్న పరిపాలనాధికారి మునిస్వామి

మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యానాం

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమాలలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్ పాల్గొని మాట్లాడారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ సుకీర్తి మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రాజేంద్రన్, మిషన్ శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

వైసిపిని బలోపేతం చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి -కిర్లంపూడి

నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో మండల కన్వీనర్లతో పార్టీ కార్యక్రమాలపై ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు, నరాల శ్రీను, గొల్లపల్లి సురేష్, రామిశెట్టి నాని, వాసిరెడ్డి భాస్కర్ బాబు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘాల మండల నాలుగో మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కెవివి.సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు కార్మికులను కోరారు. సెప్టెంబర్ ఒకటో తేదీన కొత్తపల్లి ముప్పారావు అగ్నియమ్మ కళ్యాణమండపంలో నిర్వహించే భవన నిర్మాణ, ఇతర నిర్మాణ సంఘాల మహాసభ పోస్టర్‌ను గురువారం ఎండపల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సిహెచ్.సాంబశివ కుమార్, సిపిఎం మండల కన్వీనర్ జి.అప్పారెడ్డి, జివివిడి.రెడ్డి, ఎం.సురేంద్ర, ఎ.వాసు, ఎ.సుబ్రహ్మణ్యం, సిహెచ్.పద్మావతి రావు, వి.గంగాధర్ రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ప్రాజెక్ట్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పిఠాపురం

అంగన్‌వాడీ ప్రతిపాదు ప్రాజెక్ట్ సమావేశం స్థానిక క్వారీ లారీ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం జిల్లా కార్యదర్శి చంద్రావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి పోరాటాలు, అంగన్‌వాడీల విధుల నిర్వహణపై చర్చించారు. అనంతరం ప్రాజెక్ట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కరకపల్లి సునీత, ప్రధాన కార్యదర్శిగా పి.అనంతలక్ష్మి, కోశాధికారిగా హేమలత, సహాయ కార్యదర్శులుగా టి.నాగలక్ష్మి, డి.సూర్యకుమారి, ఉపాధ్యక్షులుగా టి.పద్మ, సభ్యులుగా పి.గంగాభవాని, టి.రాణి, ఆర్.రత్నకుమారి, నందిని, అచ్చి రాజు, గనిలక్ష్మి, జి.పార్వతి ఎన్నికయ్యారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, నాయకులు రొంగల ఈశ్వరరావు, చంద్రావతి హాజరయ్యారు.



సాయం అందిస్తున్న కృష్ణంరాజు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ధర్మవరంలో ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, సర్పంచ్ పర్వత సత్యనారాయణ పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు గురువారం పర్యటించారు. ఇటీవలే గ్రామానికి చెందిన సింగులూరి శేఖర్ తండ్రి ఇటీవల మరణించడంతో శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎంఎంఆర్ ట్రస్ట్ తరుపున రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.

కోనేరులో చేపల మృత్యువాత

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని బలరామపురం వినాయక గుడి వద్ద ఉన్న కోనేరులో చేపలు గురువారం మృత్యువాత పడి చెరువులో తేలియాడాయి. దీంతో విషయం తెలిసిన గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెరువు సమీపంలో ఉన్న పంట పొలాల నుంచి గడ్డి మందు వర్షం నీరుతో చెరువులోకి రావడంతో మృతి చెందాయా, లేక మరేదైనా కారణం ఉందా అనుమానం వ్యక్తం చేస్తున్నారు చెరువులో సుమారు టన్నుకు పైగా చేపలు మృత్యువాత పడ్డాయని గ్రామస్తులు తెలిపారు.

చెరువులో నీటిని తొలగించాలని ఆదేశాలు

చేపల మృతితో చెరువులో ఉన్న నీటిని తొలగించాలని దళితులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఎంపిటిసి సోమరౌతు రవి, సర్పంచ్ పైల సీత, సొసైటీ అధ్యక్షుడు పైలా పైడిరాజు ఆందోళన చేస్తున్న వారితో చర్చలు జరిపి నీటిని తొలగించడానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కిడ్నీ బాధితునికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి -గొల్లప్రోలు

కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న దుర్గాడ గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త శనివెట్టి నరేష్‌కు సాయి ప్రియ సేవా సమితి అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. తదుపరి చికిత్స నిమిత్తం తన సాయం అందిస్తానని, కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

మణిబాబుకు పలువురి సత్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

టిడిపి మండల అధ్యక్షులు జీను మణిబాబును పలువురు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. మణిబాబు ఇటీవల నియమితులు కావడంతో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సన్మానించారు. నెహ్రూ కాలనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'నిర్లక్ష్యాన్ని ఒప్పుకోవడం మంచిదే'

ప్రజాశక్తి - జగ్గంపేట

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి పనులు పూర్తి చేయలేదని ఒప్పుకున్నందుకు తోట నరసింహంను మెచ్చుకుంటున్నా అని జగ్గంపేట ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 15 ఏళ్ళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలక పదవుల్లో ఉండి నరసింహం సొంత ఊరికి రోడ్డు వేయించుకోలేక పోయారని విమర్శించారు. కొత్త వెంకటేశ్వరరావు, ఎస్సీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, వాసిరెడ్డి ఏసు దాసు, సత్తి సదాశివరెడ్డి, చింతల రామకృష్ణ పాల్గొన్నారు.

28లోగా బార్ లైసెన్స్‌లకు దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో కేటాయించిన బార్ లైసెన్సులకు ఈ నెల 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.కృష్ణకుమారి అన్నారు. గురువారం బ్యాంకు కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కనీసం ఒక బార్‌కు నాలుగు అప్లికేషన్లు వస్తేనే లాటరీ తీస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధి నుంచి మూడు కిలోమీటర్ల లోపులో ఎక్కడైనా బార్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సిఐ దుర్గాప్రసాదరావు పాల్గొన్నారు.



ప్రమాణం స్వీకారం చేస్తున్న ఆలయ ధర్మకర్తల మండలి

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -కాజులూరు

కుయ్యేరులోని రుక్మిణీ సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మండలి ప్రమాణస్వీకారం స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పోలిశెట్టి శ్రీనివాసు, ధర్మకర్తలుగా గుండాబత్తుల వెంకటలక్ష్మి, సభ్యులుగా నందికోళ్ల వెంకటేశ్వరరావు, పిల్లి సుబ్రహ్మణ్యం, వెలిగాపు రత్నం, దేవు వరలక్ష్మి, బచ్చల సుశీల, ముత్యాల రమణమ్మ, దొంతుకుర్తి ఆదిత్య, ఖండవల్లి శ్రీనివాసాచార్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నందికోళ్ల రమేష్, చోడిశెట్టి కాశీ, పోలిశెట్టి సతీష్, గొర్ల రాంబాబు, చోడిశెట్టి వీరబాబు, నందికోళ్ల అన్నవరం, స్వామి నాయుడు పాల్గొన్నారు.

అక్షరాంధ్ర వాలంటీర్లకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - సామర్లకోట

నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అక్షరాంధ్ర కార్యక్రమంలో వాలంటీర్ల పాత్ర కీలకమైందని పలువురు వక్తలు పేర్కొన్నారు. సామర్లకోట మండలానికి కేటాయించిన 1000 మంది లెర్నర్స్‌ను అక్షరాస్యులుగా మార్చేందుకు వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కాద హిమమహేశ్వరి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు ప్రేరణ చేయించారు. ఎంఇఒ సిహెచ్.జగదీశ్వరి, వయోజన విద్య డిడి పి.వనయ్య, నోడల్ ఆఫీసర్ అనిశెట్టి వెంకటరావు, స్టాటిస్టికల్ అసిస్టెంట్ వి.సునీల్ ఆనంద్ బాబు, పి.రాజేష్, హెచ్ఎం యం.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు డి.వీరన్న, ఎస్.రాజు పాల్గొన్నారు.

ముప్పన సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పెద్దాపురం

మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర చేనేత నాయకులు ముప్పన రామారావు ప్రజలకు, చేనేత రంగానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు నివాళులర్పించారు. ఆయన 103వ జయంతి వేడుకలు చేనేత కార్మికుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముప్పన వీర్రాజు, కొండక సత్తిబాబు, మల్లిబాబు, ప్రకాష్, జయ, స్వామి, బాబూరావు, టి.సత్యనారాయణ, రాజు, పురుషోత్తం, సిహెచ్.సత్తిబాబు, చంద్రరావు, శ్రీను, శేఖర్, భగిశెట్టి భద్రావతి పాల్గొన్నారు.

రామారావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు పితాని త్రినాథరావు అన్నారు. ఈ మేరకు మండలంలో గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలైన పిల్లంక, కొత్తలంక, ఇంజరం పరదేశమ్మ ఆలయ ప్రాంతాలను మండల అధికారుల బృందం పరిశీలించింది. ఇంజరంలోని అరటికాయలంక స్లూయిస్ గేట్లు మూసివేశారు. డిసి చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, ఆర్ఐ నాగేశ్వరరావు, ఎంపిడిఒ సత్యనారాయణ, ఎఇ సుకీర్తి, ఆర్‌వి రామకృష్ణ ఉన్నారు.

లంకగ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న తహశీల్దారు

రత్నగిరిపై మాజీ మంత్రి రోజా

శంఖవరం : అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో మాజీ మంత్రి రోజా, ఎంఎల్‌సి వరుదు కళ్యాణి గురువారం పూజలు చేశారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు.

పంటల బీమా గడువు పెంపు

కాజులూరు : పంటల బీమా గడువు పొడిగించినట్లు వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలిపారు. పంటల బీమా గడువు ఈ నెల 15 వరకూ ఉండేదని, వారాంతంలో రైతుల బీమా ప్రీమియం చెల్లించేందుకు సర్వర్ సమస్యలు ఈ సేవ కేంద్రం వద్దకు వెళ్లడానికి సాంకేతిక కారణాలతో ప్రీమియం చెల్లించలేకపోయారన్నారు.

MISSING LINK DOCUMENT

My Client Juthiga Satyavathi, W/o. Juthiga Naga Raju, D.No. 4-42, Chagallu, Chagallu Mandal, E.G.Dist., My client lost his Original Link Document on 08-08-2025, i.e., Registered Link Document No. 1267/2007, SRO, Kovvuru at Chagallu Main Road, when my client went to taking Xerox copies the said document, was falling down, I, therefore request the public to intimate the same to the below address.

NUKAVARAPU RAVI BABU
Advocate, Flat No. 101
Sri Lakshmi Durga Apartments,
Opp. BSNL Office, Kovvuru
E.G.Dt., Cell: 9908259687

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: ANAKAPALLI
M.O.P. 24/2025

Between:
Kolli Rajesh ...Petitioner
And:
Sri Gogulamatam Nanaji & 2 others ...Respondents

NOTICE

To,
Respondent No.1:
Sri Gogulamatam Nanaji, S/o. Appa Rao, Hindu, aged 33 years, R/at D.No.1-13, Main Road, Surampalem Village, Rajavommangi Mandal, East Godavari District.
Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to 02-09-2025 for your appearance on that day at 10:30 A.M. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU, CH. GEETHA,
Advocates
Narsipatnam, Anakapalli District.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. 376 of 2020 in
A.C.No.592 of 2013

Between:
M/s.Sriram Transport Finance Company Limited, Kakinada Branch-3, rep.by its Senior Executive and G.P.A. Holder B.Govinda Rao ... DHr.
and
JDR: M.Sarada Devi and another W/o.Venkata Reddy, D.No.60-1-9, Jagannaickpur, Kakinada

పై నెంబరు గల అమలు గ్రంథములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారు Order 21 R 64 & 66 CPC ద్వారా నోటీసు సర్వీసు జారీ చేయబడినది. మీరు తీసుకొనుటకు తగు చర్యలు తీసుకోవాలి. ఈ కేసు దఫా నిమిత్తం ది.26-08-2025 తేదీకి వాయిదా వేసినారు. మీరు సదరు తేదీన కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనిచో మీ గైర్హాజరీలో విచారించి తగు ఉత్తర్వులు జారీ చేయబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.రమాకాంత్, అడ్వకేట్,
డోర్ నెం.64-15-14, రాజశేఖర్ కాలనీ, S.అచ్యుతాపురం, కాకినాడ. సెల్: 98492 15992

IN THE COURT OF THE VI ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. 339 of 2024 in
A.C.No.355 of 2014

Between:
M/s.Sriram Transport Finance Company Limited, Kakinada Branch-3, rep.by its Senior Executive and G.P.A. Holder Manda Bhadra Rao ... DHr.
and
Bavisetty Krishna Veni and another ....JDRs
JDR 2: Bavisetty Venkateswara Rao S/o.Veerraju, D.No.4-88, Panduru, Kakinada

పై నెంబరు గల అమలు గ్రంథములో 2వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారు Order 21 Rule 22 CPC ద్వారా నోటీసు సర్వీసు జారీ చేయబడినది. ఈ కేసు దఫా నిమిత్తం ది.15-09-2025 తేదీకి వాయిదా వేసినారు. మీరు సదరు తేదీన కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనిచో మీ గైర్హాజరీలో విచారించి తగు ఉత్తర్వులు జారీ చేయబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.రమాకాంత్, అడ్వకేట్,
డోర్ నెం.64-15-14, రాజశేఖర్ కాలనీ, S.అచ్యుతాపురం, కాకినాడ. సెల్: 98492 15992

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, EAST GODAVARI, RAJAMAHENDRAVARAM
(In the matter of Minors 1) Chindram Manohar Varma aged 7 years and 2) Chindram Nihaswi, aged 3 years.)
GUARDIAN O.P.NO.82 OF 2025

Between:-
Chindram Sridevi. ...Petitioner
AND
None ...Respondents

Where as the petitioner filed the above petition under Section 29 of the Guardian and Wards Act, seeking permission to sell the minors 1/12th undivided and unspecified interest each in the petition schedule property at not less than Rs.17,20,000/- per acre and to deposit the proceeds of the minors in any Nationalized Bank in the shape of Fixed Deposit or in any manner which the Hon ble Court may direct.Hence, Persons having objection for grant of such relief may state their objections in writing before the Hon'ble VIII Additional District Judge's Court, East Godavari, Rajamahendravaram at 10.30 A.M. on 19-09-2025.

PETITION SCHEDULE

East Godavari District, Korukonda Sub Registry, Korukonda Mandal, Burugupudi village:
Item-1:-L.P.No. 1852 Corresponding to previous S.No. 464/2C, an extent of Ac.1.0930 bounded by.
East: Property of Kukkala Raju.
South: Property of Bade Annapurna.
West: Property of Bheri Narasimhulu and others.
North: Pushkar canal.
Item-2. L.P.No.1855 corresponding to previous S.No.464/2A of an extent of Ac.0.1830 bounded by.
East : Land of Kukkala Raju
South : Pushkar Canal.
West : Property of Bheri Narasimhulu
North: Road

Ch.Prabhakar Rao
Advocate for Petitioner
Rajamahendravaram rajamahendravaram
Date. 21-08-2025 Ph.08832444780

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం,
Creditor I.P.No.19/2025

Between:-
Samudrala Veera Venkata Satyanarayana ...Petitioner
And
1. Pachipulusu Rambabu, so of Bala Subbayya, aged 50 years, Business, D.No.5-50/A, RAJANAGARAM Village and Mandal, E.G.Dt.,
2. Samudrala Venkateswara Rao, son of Ramayya, aged 76 years, D.No.5-50, G.Dt., RAJANAGARAM village and Mandal,
3. Pachipulusu Govinda Rao, son of Bala Subbayya, aged 54 years, D.No.5-65, RAJANAGARAM village and Mandal, E.G.Dt.,
4. Pachipulusu Veera Venkateswara Rao, Bala Subbayya, D.No.5-65, RAJANAGARAM village and aged 47 years, Mandal, E.G.Dt.,
5. Atmakuri Dhanalakshmi, wife of Srinu, aged 52 years, D.No.8-31, Main Road, RYALI Village, Atreyapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District ...1,2,3,4,5,Respondents

పై గ్రంథములో 1వ ప్రతివాదిని, మరియు 3నుండి 5 ప్రతివాదులను 2వ ప్రతివాదికి నెం.2356/2025 ది.19-03-2025 SRO రాజానగరం సబ్ రిజిస్ట్రార్‌లో రిజిస్టరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 1వ ప్రతివాదిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయవలసినదిగా కోర్టులో గ్రంథము దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా పై గ్రంథములో అభ్యంతరములు ఉన్న ఎడల ది.29-08-2025 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30గంటలకు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొనబడును.
(By Order of Court)
G.V.V.Satyanarayana
Advocate
Rajahmundry Rajahmundry
20-08-2025. Cell.9441814314

NAME CHANGE

I, VADAPARTHI SATHYA (Old Name), W/O.VEERABHADRA RAO, D.No.18-7-46, Samalkota, Kakinada District, Andhra Pradesh -533440. I have changing my name from VADAPARTHI SATHYA (Old Name), to VADAPARTHI SATYA (New Name). Hence forth I am being called as VADAPARTHI SATYA For all purpose.

మార్కులలిస్టు పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం నిడదవోలు గ్రామానికి చెందిన కొల్లి సౌమ్య (KOLLI SOUMYA) తండ్రి కొల్లి నాగభూషణం (KOLLI NAGA BHUSHANAM) అను నేను నా యొక్క 10వ తరగతి మార్కులలిస్టును ఫోటోకాపీ తీసుకొనుటకు జిరాక్స్ సెంటర్‌కు వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. 10th Marksheet Reg.No.1530119291 కలదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు, ఫోన్ నెంబరుకు తెలుపగలరు.

కొల్లి.సౌమ్య
తండ్రి, నాగభూషణం
డోర్.నెం.10-11-13/1, బస్టాండ్ రోడ్ నిడదవోలు, తూర్పుగోదావరి జిల్లా,ఆంధ్రప్రదేశ్
సెల్.9154357607

డాక్యుమెంట్స్ పడిపోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం సామంతకుర్రు ఎస్ పల్లిపాలెం గ్రామానికి చెందిన పశ్చిమాల లీలాప్రసాద్ S/o. వీరాస్వామి కి చెందిన సామంతకుర్రు రెవెన్యూలో 65 1/2 సెంట్లు జిరాయితీ పల్లం భూమి కలదు. దాన్యుమెంట్ నెంబర్ 23/2001న సర్వే నెంబర్ 6/3లో 4 1/2 సెంట్లు, 8/1లో 30 సెంట్లు, 8/4లో 31 సెంట్లు మొత్తం 65 1/2 సెంట్లు,భూమికి సంబంధించిన డాక్యుమెంట్ పడిపోయినది. ది.14-07-2025 తేదీన డాక్యుమెంట్స్ తీసుకుని ఇంటికెళ్ల నుండి గుడివాని చింత వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్ కు అందజేయగలరు.

పశ్చిమాల లీలాప్రసాద్,
S/o. వీరాస్వామి,
సామంతకుర్రు, ఎస్.పల్లిపాలెం
అల్లవరం మండలం, సెల్.9963465230

పాస్‌పోర్ట్ పడిపోయినది

గిడ్ల విజయలక్ష్మి, భర్త పేరు వెంకట సత్యనారాయణ, కొమానపల్లి పంచాయితీ, ముమ్మిడివరం వాసిని. ది.02-08-2025న నేను నా పాస్‌పోర్ట్ నెం.ఎల్ 9997494 గల పాస్ పోర్ట్ ను మరియు ఎడ్ పాస్‌పోర్ట్ నెం.ఎస్ 0635898 ఈసిఎం.బి.ఏ ఐటీ 5552971125 జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్ కు వచ్చి మాసుకోగా ఓకేపల్ వైట్ పోర్ట్ పాస్ పోర్ట్ పడిపోయినది. వెంటనే ఓకేపల్ పాస్ పోర్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరుచున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

గిడ్ల విజయ లక్ష్మి
భర్త పేరు వెంకట సత్యనారాయణ, డోర్ నెం.4-147, మెయిన్ రోడ్,కొమానపల్లి,ముమ్మిడివరం మండలం, డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం.63091 69305.

దస్తావేజులు పడిపోయినవి

పెద్దాపురం పట్టణం మంగళవారపు పేటకు చెందిన రాసంశెట్టి రామకృష్ణ పరమహంస S/o.లేట్ రాసంశెట్టి సూర్యనారాయణ మూర్తి తెలియజేయునది ఏమనగా నా సొత్తులైన మండలం జల్లూరు గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 131-7A-3 మరియు131-7A-4లలో రెండు ఎకరాల భూమి కలదు. ఈ భూమికి సంబంధించిన దస్తావేజు నెంబర్ 1067-1978, మరియు పెద్దాపురం పట్టణము మంగళవారం పేట రెవెన్యూ వార్డ్ నెంబర్ 11,పెద్దాపురం నెంబర్ 15-10-3, ఎసెస్ మెంట్ నెం.1062004631 ఇంటికి సంబంధించిన దస్తావేజులు తీసుకుని పెద్దాపురం నుండి కాకినాడకు బస్సులో ప్రయాణం చేస్తుండగా పడిపోయినవి. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాను.

రాసంశెట్టి రామకృష్ణ పరమహంస
మంగళవారం పేట పెద్దాపురం- కాకినాడ జిల్లా
సెల్- 9342446528

ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్ట్ (జూనియర్ డివిజన్),నిడదవోలు
E.P.No.10/2024
O.S.No.159/2021

కొట్టి మురళీధరరావు ... డిక్రీ హోల్డర్(D.H.R.)
వర్సెస్
ఉక్కుసూరి వీర వెంకట సత్యనారాయణ ...జడ్జిమెంట్ డెబ్టర్(J.D.R.)

To.
ఉక్కుసూరి వీర వెంకట సత్యనారాయణS/o వీర రాఘవులు, హిందూ, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రీషియన్, విశ్వేశ్వరం గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.

నోటీసు

పైన పేర్కొన్న O.S.No.159/2021లో డిక్రీ జారీ అయి, డిక్రీ అమలు కొరకు డిక్రీ హోల్డర్ ఈ E.P.No.10/2024 ను దాఖలు చేయడమైనది. మీకు పోస్ట్ ద్వారా, శ్రీ కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు ఉద్దేశ్యపూరకంగా నోటీసు అందుకొనక కాలయాపన చేయచున్నందున శ్రీ కోర్టు ఆదేశానుసారంబట్టి, మీకు యీ పేపర్ ప్రకటన ద్వారా ఈ నోటీసు జారీ చేయబడుచున్నది. మీరు గౌరవనీయ న్యాయస్థానం ముందు 28-08-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు కావలెనని. హాజరుకాకపోతే, ఈ విషయము మీ గైర్హాజరీలో మీకు వ్యతిరేకంగా కేసు నిర్ణయించబడును.

MD.మహేబూబ్
అడ్వకేట్
నిడదవోలు
22-08-2025 డిక్రీ హోల్డర్ తరఫు న్యాయవాది

అదనపు సివిల్ జడ్జి కోర్ట్ (జూనియర్ డివిజన్),నిడదవోలు
E.P.No.6/2025
O.S.No.53/2024

పల్లి వీర రాఘవులు ...డిక్రీహోల్డర్(D.H.R)
వర్సెస్
దార్ల కోట సత్తిబాబు ...జడ్జిమెంట్ డెబ్టర్(J.D.R.)

To.
దార్ల కోట సత్తిబాబు S/oరామారావు, హిందూ, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి: బిజినెస్, ఇంటి. నెం.3-2A-16, పంగిడి రోడ్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.

నోటీసు

పైన పేర్కొన్న O.S.No.53/2024 లో డిక్రీ జారీ అయి, డిక్రీ అమలు కొరకు డిక్రీ హోల్డర్ ఈ E.P.No.6/2025 ను దాఖలు చేయడమైనది. మీకు పోస్ట్ ద్వారా, శ్రీ కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు ఉద్దేశ్యపూరకంగా నోటీసు అందుకొనక కాలయాపన చేయచున్నందున శ్రీ కోర్టు ఆదేశానుసారంబట్టి, మీకు యీ పేపర్ ప్రకటన ద్వారా ఈ నోటీసు జారీ చేయబడుచున్నది. మీరు గౌరవనీయ న్యాయస్థానం ముందు 25-08-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు కావలెనని. హాజరుకాకపోతే, ఈ విషయము మీ గైర్హాజరీలో మీకు వ్యతిరేకంగా కేసు నిర్ణయించబడును.

MD.మహేబూబ్
అడ్వకేట్
నిడదవోలు
22-08-2025 డిక్రీ హోల్డర్ తరఫు న్యాయవాది